ప్రజాశక్తి
ఆదివారం 31 మార్చి 2024 5
అనంతపురం

టిడిపి కార్యాలయం వద్ద కరపత్రాలను దహనం చేస్తున్న ప్రభాకర్‌చౌదరి మద్దతుదారులు

అనంతలో 'మేమంతా సిద్ధం'

◆జగన్‌కు ఘనస్వాగతం పలికిన వైసిపి శ్రేణులు ◆వైసిపిలో చేరిన ఉమామహేశ్వర నాయుడు

మహిళలతో మాట్లాడుతున్న జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి తలపెట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్ర శనివారం నాటికి నాలుగో రోజుకు చేరుకుంది. నాలుగో రోజు ఉదయం కర్నూలు జిల్లాలో తుగ్గలి ప్రారంభమైన యాత్ర సాయంత్రానికి అనంతపురం జిల్లాకు చేరుకుంది. గుత్తి మండలం బసినేపల్లి వద్ద జిల్లాలోకి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రవేశించారు. సరిహద్దుల్లో వైసిపి ముఖ్య నాయకులు పెద్దఎత్తున ఆయన స్వాగతం పలికారు. అక్కడి నుంచి గుత్తి పట్టణంలో రోడ్‌షో నిర్వహించారు. పట్టణంలో దారి పొడవునా వైసిపి నాయకులు, అభిమానులు వైసిపి జెండాలను చేతబట్టుకుని ముఖ్యమంత్రికి మద్దతు పలికారు. అక్కడి నుంచి పామిడి, కల్లూరు, గార్లదిన్నె మీదుగా రాప్తాడు వరకు యాత్ర సాగింది. మొత్తం జాతీయ రహదారి 44పైనే ఈ యాత్ర సాగడంతో వాహనాల రాకపోకలకు కొంత అంతరాయం కలిగింది. యాత్రలో ఎక్కడా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడలేదు. కేవలం అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అక్కడక్కడ వృద్ధులు, మహిళలు, పిల్లలను పలకరిస్తూ ముందుకు కదిలారు.

బస్సు నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న జగన్

మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా తిరిగి వైసిపి గూటికేనా ?

కదిరి మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా తిరిగి వైసిపిలో చేరతారని జోరుగా ప్రచారం సాగుతోంది. 2014లో వైసిపి తరుపున పోటీ చేసి ఎమ్మెల్యేగా చాంద్‌బాషా గెలుపొందారు. తరువాత ఆయన వైసిపిని వీడి టిడిపిలో చేరారు. 2019 ఎన్నికల్లో టిడిపి టిక్కెట్టు ఆశించి భంగపడ్డారు. ఈసారి కూడా ఆయనకు కాకుండా కందికుంట వెంకట ప్రసాద్‌కే టిక్కెట్టును ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన టిడిపిని వీడి వైసిపిలో మళ్లీ చేరుతారని ప్రచారం నడుస్తోంది. అది కూడా మేమంతా సిద్ధం యాత్రలోనే ముఖ్యమంత్రి సమక్షంలో వైసిపిలో చేరే అవకాశాలున్నట్టు తెలుస్తోంది.

జగన్ సమక్షంలో వైసిపిలో చేరుతున్న మాదినేని ఉమామహేశ్వర నాయుడు

వైసిపిలోకి టిడిపి కళ్యాణదుర్గం ఇన్‌ఛార్జి మాదినేని ఉమా

ముఖ్యమంత్రి పర్యటన జిల్లాలోకి ప్రవేశించకముందే టిడిపికి షాక్ తగిలింది. కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న మాదినేని ఉమామహేశ్వర నాయుడు టిడిపిని వీడి వైసిపిలో చేరారు. ఈ మేరకు ఆయన రాయలసీమ వైసిపి ఇన్‌ఛార్జ్‌గా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాప్తాడు తాజా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర నారాయణ, కళ్యాణదుర్గం వైసిపి అభ్యర్థి తలారి రంగయ్యలతో కలసి తుగ్గలికి వెళ్లారు. అక్కడ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఆయనతోపాటు నియోజకవర్గంలోని ఇతర టిడిపి నాయకులు కూడా వైసిపిలో చేరారు.

అనంతలో ఆగని టిడిపి టికెట్ సెగ

◆డివిజన్ కార్యాలయాల్లో సామగ్రి దహనం

◆చౌదరి అభిమాని దంపతుల ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

టిడిపి అనంతపురం అర్బన్ నియోజకవర్గం టికెట్ చిచ్చు ఇప్పట్లో చల్లారేలా కన్పించడం లేదు. నియోజకవర్గం ఇన్‌ఛార్జి వైకుంఠం ప్రభాకర్ చౌదరికి టికెట్టు ఇవ్వకపోవడంతో ఆయన మద్దతుదారులు శనివారం నాడు కూడా నిరసనను కొనసాగించారు. నగరంలోని పలు డివిజన్, గ్రామ పంచాయతీల్లోని టిడిపి కార్యాలయాలను ధ్వంసం చేశారు. ఎన్నికల సామగ్రి, ఫర్నిచర్, టిడిపి జెండాలు, సిక్స్ ప్యాక్ కిట్లు, కరపత్రాలను నిప్పు పెట్టి కాల్చివేశారు. ఇదే సమయంలో వైకుంఠం ప్రభాకర్ చౌదరి తన నివాసంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ప్రభాకర్‌చౌదరిని అభిమానించే నారాయణపురం పంచాయతీకి చెందిన భార్యాభర్తలు నాగరాజు, మమత పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించారు. వెంటనే వారిని హుటాహుటిన చికిత్స నిమిత్తం ప్రభుత్వ సర్వజనాసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భార్యాభర్తలను ప్రభాకర్‌చౌదరి పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. రుద్రంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఫర్నిచర్ సూపర్ సిక్స్ క్యాలెండర్లు, జెండాలు, లోకేష్ ఫ్లెక్సీలు, కటౌట్‌లను రోడ్డుపై అంటించారు.

డిఇఇ రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డి సేవలు స్ఫూర్తిదాయకం

అనంతపురం : పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ ఉద్యోగుల అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, డిఇఇ రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డి సేవలు స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు కొనియాడారు. పీఆర్, పీఐయూ, క్వాలిటీ విభాగం అధికారులు భాస్కర్‌రెడ్డిని శనివారం వేర్వేరుగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అనంతపురంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న పీఆర్ సబ్ డివిజన్ కార్యాలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ హోదాలో అనంతపురం రూరల్, శింగనమల నియోజకవర్గాల్లో ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. తన పరిధిలో అభివృద్ధితోపాటు ఉద్యోగ సంఘం నేతగా భాస్కర్ రెడ్డి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చూపిన చొరవ ఉద్యోగులు ఇప్పటికీ మరచిపోలేరన్నారు. ఈ కార్యక్రమంలో పిఐయు ఇఇ చంద్రశేఖర్, డిఇఇ గురుమూర్తి, శ్రీనివాసమూర్తి, ఎఇ పాండురంగారెడ్డి, క్వాలిటీ విభాగం ఇఇ మూర్తి, డిఇఇ రాజేశ్వరరెడ్డి, భరత్‌రెడ్డి, ఎఇ కృష్ణజ్యోతి, ఉద్యోగులు సురేష్‌రెడ్డి, మాధవి, జగన్నాథరెడ్డి, శ్రీదేవి, కవిత, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కమనీయం..ఖాద్రీశుని రథోత్సవం..!

◆భక్తులతో నిండిపోయిన కదిరి తిరువీధులు

◆పలుచోట్ల అన్నదానం, మజ్జిగ పంపిణీ

◆పోలీసులు, అధికారుల పటిష్ట బందోబస్తుతో రథోత్సవం ప్రశాంతం

తిరుమాడవీధుల్లో కొనసాగుతున్న ఖాద్రీశుని రథోత్సవం

రథోత్సవంలో శ్రీదేవిభూదేవి సమేత శ్రీవారు

ప్రజాశక్తి-కదిరి టౌన్, కదిరి అర్బన్

కదిరి ఖాద్రీశుని రథోత్సవం కమనీయంగా జరిగింది. వేలాదిగా తరలొచ్చిన భక్తజనంతో కదిరి మాడవీధులు కిక్కిరిసిపోయాయి. పెద్ద సంఖ్యలో హాజరైన యువత రథాన్ని లాగేందుకు పోటీ పడ్డారు. మల్లెలు, దవనం, మిరియాలు స్వామి వారిపై చల్లి మొక్కులు తీర్చుకున్నారు. 11 రోజుల పాటు విశేష పూజలందుకున్న శ్రీభూదేవి సమేతుడైన నారసింహుడు రథంపై దేవేరులతో తిరుమాడవీధుల్లో తిరుగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

కదిరి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో అత్యంత ముఖ్యమైన రథోత్సవ కార్యక్రమం శనివారం వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 12వ రోజు రథోత్సవాన్ని నేత్రపర్వంగా కొనసాగించారు. తేరుఉత్సవాన్ని చూసేందుకు ఆంధ్ర, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు నుంచి లక్షలాది మంది తరలొచ్చారు. దీంతో కదిరి పట్టణం జనసంద్రంగా మారింది. మండుటెండను లెక్కజేయకుండా భక్తులు శ్రీవారి దర్శనానికి బారులుదీరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అటు అధికార యంత్రాంగం, ఇటు దాతల సాయంతో అన్ని సౌకర్యాలనూ ఏర్పాటు చేశారు. రోడ్డు వెంబడి తాగునీరు, మజ్జిగ, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. రథోత్సవం ప్రారంభం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఎవి.నరసింహాచార్యులు, పార్థసారథి చార్యులు రథం(తేరు)ముందు ఉదయం 7.45 గంటలకు రథహోమం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం శ్రీదేవి భూదేవి సమేతంగా వసంత వల్లభుడుని రథంపై కూర్చో బెట్టారు. 8-10గంటలకు రథం ముందుకు కదిలింది. 12-50 గంటలకు యథాస్థానానికి తేరు చేరుకొంది. తేరుపై మాజీ ఎమ్మెల్యే ఎంఎస్.పార్థసారథి, విష్ణువర్ధన్ రెడ్డి, వంశీకష్ణలు రథం గమనాన్ని భక్తులకు వివరిస్తూ సవ్యంగా ముందుకు సాగేలా సూచనలు ఇచ్చారు. రథం సులభంగా ముందుకు కదిలేందుకు గంగిరెడ్డిపల్లి, గజరెడ్డిపల్లి, మూర్తిపల్లి , కూటగుళ్ల, బేరిపల్లికి చెందిన స్వామి వారి కాపులు వెనకాల తెడ్లు వేస్తూ సహకరించారు. రథోత్సవంలో ప్రత్యేకంగా విక్రయించే కదిరి మల్లెలు, కుంకుమ, దవనంను భక్తులు కొనుగోలు చేశారు.

రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

లక్ష్మీ నరసింహస్వామిని బ్రహ్మరథోత్సవాన్ని ఎమ్మెల్యే సిద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, పార్థసారథిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి వెండిదండి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్, పూల శ్రీనివాసులు రెడ్డి తదితర ప్రముఖులు తేరు మోకులులాగి రథంను ప్రారంభించారు. ముగ్గురు డీఎస్పీలు, 10 మంది సిఐలు, 15 మంది ఎస్ఐలు 300 మంది ప్రత్యేక బలగాలు,100 మంది హోంగార్డులు భద్రతా సిబ్బందిలో పాల్గొన్నారు. రథోత్సవంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు అధికారులు, పోలీసు యంత్రాంగం తీసుకున్న అన్ని చర్యలూ మంచి ఫలితాలను ఇచ్చాయి. దీంతో రథోత్సవం ఆద్యంతం ప్రశాంత వాతావరణంలో కొనసాగింది.

కూటమిలో 'పరిపూర్ణ'ంగా విభేదాలు..!

◆'పురం' స్థానంపై పట్టు వదలని పరిపూర్ణానందస్వామి

◆పార్లమెంట్, అసెంబ్లీ రెండు స్థానాల్లోనూ పోటీ చేస్తానంటూ ప్రకటన

◆కూటమికి పెద్ద షాక్‌నిస్తున్న స్వామీజీ

ప్రజాశక్తి-హిందూపురం

కూటమిలో సీట్ల సర్దుబాటు ప్రక్రియ పూర్తయ్యింది. ఉమ్మడి జిల్లాలోని రెండు పార్లమెంట్, 14 అసెంబ్లీ స్థానాలకు ఉమ్మడి అభ్యర్థులను ప్రకటించారు. ఇందులో భాగంగా ధర్మవరం బిజెపికి కేటాయించగా, మిగిలిన రెండు పార్లమెంట్, 13 అసెంబ్లీ స్థానాల్లో టిడిపి పోటీ చేయనుంది. హిందూపురం పార్లమెంట్ స్థానం నుంచి బరిలో దిగేందుకు కాకినాడ శ్రీ పీఠం పీఠాధిపతి పరిపూర్ణానంద స్వామీజీ ఏడాది కాలంగా ప్రయత్నాలు చేస్తున్నారు. బిజెపి, టిడిపి మధ్య పొత్తు కుదిరితే వారికి ఉన్న ఓటు బ్యాంకుతో గెలుపొందవచ్చు అని ఆశించారు. అందులో భాగంగానే పలుమార్లు ఆయన హిందూపురం పార్లమెంట్ పరిధిలోని పలు నియోజకవర్గాల్లో పర్యటించారు. గత నెలలో తాను కూటమి అభ్యర్థిగా హిందూపురం పార్లమెంట్ స్థానం నుంచి బరిలో ఉంటానని ప్రకటన కూడా చేశారు. ప్రకటన అయితే చేశారు గానీ టికెట్‌ను తెచ్చుకోలేకపోయారు. ఈ స్థానాన్ని పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారథికి కేటాయిస్తూ టిడిపి నిర్ణయం తీసుకుంది. పరిపూర్ణానంద పురం పార్లమెంట్ టికెట్ కోసం దేశరాజధాని స్థాయిలో బిజెపి పెద్దలతో మంతనాలు చేసినట్లు తెలుస్తోంది. పరిపూర్ణానందకు పార్లమెంట్ టికెట్టు ఇస్తే ఎంపీ సీటుతో పాటు దాని పరిధిలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లో కూటమి అభ్యర్థులపై ప్రభావం పడి ఓడిపోయే ప్రమాదం ఉందని టిడిపి నేతలు బిజెపి పెద్దలకు వివరించినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో చివరి వరకు ఎన్ని ప్రయత్నాలు చేసిన పరిపూర్ణానంద స్వామికి మాత్రం టికెట్టు దక్కలేదు.

పరిపూర్ణానంద రాజకీయంగా ఎదగాలన్న ఉద్దేశంతో గత కొన్ని నెలలుగా హిందూపురం పార్లమెంటు, అసెంబ్లీ కేంద్రంగా ప్రత్యేక దష్టి సారించారు. రాజకీయంగా ఎన్నికల్లో పోటీ చేయాలన్న సంకల్పంతో పలు కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు చేరువయ్యే ప్రయత్నం చేశారు. బిజెపి టికెట్‌పై పోటీ చేస్తానని కూడా ఆయన అనుయాయుల వద్ద పలుమార్లు తెలియజేశారు. రాష్ట్రంలో టిడిపి, బిజెపి, జనసేన కూటమిగా ఏర్పడడంతో ఈ మూడు పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా బిజెపి నుంచి తానే పోటీలో ఉంటానని కూడా ప్రకటనలు చేస్తూ వచ్చారు. కూటమి ఈయన ఆశలపై నీళ్లు చల్లి, టిడిపి అభ్యర్థిని ప్రకటించింది. దీంతో ఒక్కసారిగా పరిపూర్ణానందస్వామి అయోమయంలో పడ్డారు. టికెట్ దక్కకపోవడంతో కూటమిపై ధిక్కార స్వరం విన్పిస్తున్నారు. టికెట్టు దక్కకపోవడంతో పరిపూర్ణానంద తనదైన శైలిలో టిడిపి, బిజెపి, జనసేనపై విమర్శలు ఎక్కుపెట్టారు. హిందూపురం పార్లమెంట్‌తో పాటు హిందూపురం అసెంబ్లీ రెండు స్థానాల్లోనూ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగుతానంటూ ఆయన ప్రకటన చేశారు. తనకు టికెట్టు దక్కకుండా చేసిన టిడిపి కూటమి అభ్యర్థులను ఓడించి తీరుతానంటూ ప్రతినబూనారు. పరిపూర్ణానంద ప్రకటనతో ఒక్కసారిగా కూటమిలో కలవరం మొదలైంది. పరిపూర్ణానంద స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే కూటమి అభ్యర్థుల గెలుపోటములపై ప్రభావం చూపే అవకాశం ఉంటుందా... అన్న లెక్కలను టిడిపి, బిజెపి నాయకులు వేసుకుంటున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసే విషయంపై నేడు(ఆదివారం) పట్టణంలో తన సన్నిహితులతో సంప్రదింపులు జరిపేందుకు ఆత్మీయ సమావేశాన్ని పరిపూర్ణానంద ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. సమావేశం వివరాలను అయితే అధికారంగా ప్రకటించలేదు.

బిజెపి సహకారం అంతంతమాత్రమే..!

తన సిద్ధాంతాలు, బిజెపి సిద్ధాంతాలు ఒకటే అయిన నేపథ్యంలో తాను ఆ పార్టీ నుంచి పోటీ చేస్తానని ముందునుంచి పరిపూర్ణానంద చెబుతూ వస్తున్నారు. బిజెపి మాత్రం ఆయనకు టికెట్టు ఇవ్వకుండా చేయి ఇచ్చింది. ఇక స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకుల నుంచి సహకారం అంతంత మాత్రంగానే ఉండే పరిస్థితి హిందూపురంలో కన్పిస్తోంది. కేవలం ఒక వర్గం నాయకులు మాత్రమే ఆయనకు మద్దతుగా ఉంటున్నారు. ఈ మద్దతును కూడా వారు బహిరంగంగా ప్రకటించడం లేదు. ఒకవేళ ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే స్థానిక బిజెపి నేతల నుంచి ఎలాంటి సహకారం ఉంటుందనేది ప్రశ్నార్థకంగానే ఉంది. పరిపూర్ణానంద పోటీలో ఉంటే మాత్రం కూటమి ఓట్లకు గండిపడే అవకాశం ఉందనే భావనను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంట్ పరిధిలో కదిరి, హిందూపురం, ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ముస్లిం, మైనార్టీలు తనకు మద్దతుగా నిలుస్తారనే ధీమాను ఆయన వ్యక్తం చేస్తుండడం గమనార్హం. ఇలాంటి పరిస్థితుల్లో హిందూపురం కూటమికి కొరకరాని కొయ్యగా మారిన పరిపూర్ణానందను బిజెపి అధిష్టానం ఏ మేరకు శాంతిపజేస్తుందన్నది వేచి చూడాల్సి ఉంది.

అందరినీ కలుపుకుని ముందుకెళ్తా..

అనంతపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి 'దగ్గుపాటి'

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అందరినీ కలుపుకుని ముందుకెళ్లడంతోపాటు గెలుపొంది అధినేత చంద్రబాబుకు బహుమతి ఇస్తానని అనంతపురం అర్బన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటు వెంకటప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. టిడిపి శ్రేణులు, నాయకులు శనివారం దగ్గుపాటి నివాసం వద్దకు చేరుకుని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ ఈ సార్వత్రిక ఎన్నికలు టిడిపికి ఎంతో ప్రత్యేకమన్నారు. అనేక సమీకరణాల నడుమ తనకు అధిష్టానం అనంతపురం ఎమ్మెల్యే టికెట్ కేటాయించిందన్నారు. 2014 నుంచి తాను రాజకీయాల్లో ఉన్నానన్నారు. టిడిపి రాష్ట్ర పంచాయతీరాజ్ కమిటీలో తనవంతు సేవలు అందించానన్నారు. తన సేవలను గుర్తించిన అధిష్టానం ఎమ్మెల్యే సీటు ఇచ్చిందన్నారు. కాగా ప్రభాకర్‌చౌదరి తమ కుటుంబానికి బంధువు అన్నారు. ఏళ్ల తరబడి రాజకీయాల్లో ఉన్న ఆయనకు టికెట్ రానందుకు కొంత అసమ్మతి ఉండటం సహజమన్నారు. కార్యకర్తల్లో కూడా ఆవేశాలు, అసహనాలు ఉంటాయన్నారు. అయితే వారందరి ఇంటికి వెళ్లి తనకు మద్దతుగా నిలిచేలా కోరుతానన్నారు. ఏదిఏమైనా అధినాయకత్వం నమ్మకాన్ని వమ్ము చేయకుండా అనంతలో గెలిచి టిడిపి జెండాను ఎగురవేస్తామని వ్యక్తం చేశారు.

వ్యాధిగ్రస్తులను మూల్యాంకనం విధుల నుంచి మినహాయించాలి

డిఇఒ కార్యాలయ ఎడికి యుటిఎఫ్ నేతల వినతి

డిఇఒ కార్యాలయ ఎడికి వినతిపత్రం సమర్పిస్తున్న యుటిఎఫ్ నేతలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

గుండె, కిడ్నీలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, ప్రత్యేక అవసరాలు కలిగిన, అనారోగ్యాలతో బాధపడుతున్న ఉపాధ్యాయులు, చంటిబిడ్డ తల్లులు, గర్భిణులు, ఆపరేషన్ చేయించుకున్న ఉపాధ్యాయులను మూల్యాంకనం విధుల నుంచి మినహాయించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం స్థానిక జిల్లా విద్యా శాఖ ఎడి క్రిష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూల్యాంకన కేంద్రంలో సరిపడా స్పెషల్ అసిస్టెంట్లను నియమించాలన్నారు. ఉపాధ్యాయులకు సరిపడు బల్లలను కుర్చీలను ఏర్పాటు చేయాలన్నారు. ఉక్కపోత ఎక్కువగా ఉన్నందున సరిపడు ఫ్యాన్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున సరిపడు చల్లటి మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప మాట్లాడుతూ 60ఏళ్ల దాటిన వారికి మూల్యాంకన విధుల నుంచి మినహాయించాలన్నారు. మూల్యాంకనం చేయడానికి రోజుకు ఒక్కొక్కరికి 20 పేపర్స్‌ను మాత్రమే ఇవ్వాలన్నారు. మహిళలకు ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే అత్యవసర వైద్య చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పరీక్ష జవాబు పత్రాలకు సంబంధించిన మూల్యాంకనం రెమ్యూనరేషన్‌ను వెంటనే ఖాతాలకు జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు రమణయ్య, సహాధ్యక్షురాలు సరళ, కోశాధికారి రాఘవేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ, కార్యదర్శి ప్రమీల, వివిధ మండలాల నాయకులు వీరేశ్వరాచారి, చంద్రమోహన్, గంగాధర్, రాజేంద్ర, వెంకట నాయుడు, ఆదిశేషప్ప తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందులు రానీయొద్దు

నీటి వృథాపై అవగాహన కల్పించాలి : కలెక్టర్ - గార్లదిన్నె, పామిడి మండలాల్లో తాగునీటి పథకాల పరిశీలన

పామిడిలో మంచినీటి పతకం పంప్‌హౌస్‌ను తనిఖీ చేస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి

ప్రజాశక్తి-గార్లదిన్నె

వేసవికాలంలో తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం గార్లదిన్నె మండల కేంద్రం, కల్లూరు గ్రామం వద్ద పెన్నానదిలో ఉన్న తాగునీటి పథకాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పామిడి మండల కేంద్రంలోని శ్రీసత్యసాయి మంచినీటి పథకం పంప్‌హౌస్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి ఎద్దడి ఎదురుకాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సేవ్ వాటర్ క్యాంపెయిన్ చేపట్టాలన్నారు. ముఖ్యంగా నీటి వృథాపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో తాగునీటి పథకాలను పరిశీలించి ఎక్కడైనా మరమ్మతులు ఉంటే చేపట్టాలన్నారు. పైప్‌లైన్ లీకేజీలు, బోర్ల మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. గార్లదిన్నె, పామిడి మండలాల పరిధిలో ఎన్ని తాగునీటి పథకాలు ఉన్నాయి, ఎన్ని పనిచేస్తున్నాయి, తదితర వివరాలపై ఆరాతీశారు. గార్లదిన్నె మండల కేంద్రంలో ఉన్న తాగునీటి పథకాలు, పామిడి మండల కేంద్రంలో ఉన్న శ్రీ సత్యసాయి మంచినీటి పథకం పంప్‌హౌస్ ద్వారా రోజుకి ఎన్ని లీటర్ల నీటిని సరఫరా చేస్తున్నారు, ఎన్ని లీటర్ల నీరు సరఫరా చేయాల్సి ఉంది, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లేకుండా అవసరమైన చోట తాగునీటి పథకాలకు మరమ్మతులు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు నీరు సరఫరా చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ హసాన్ బాషా, డిపిఒ ప్రభాకర్‌రావు, ఆర్డబ్ల్యూఎస్ ఇఇ జవహర్‌కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ కళ్యాణి, ఎంపిడిఒ వెంకటమ్మ, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీటీని రక్షించుకుందాం : కెవిపిఎస్

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

జిల్లాకు వరప్రదాయని అయిన రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు (ఆర్డీటీ)ని రక్షించుకుందామని కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.వెంకటేష్, ఓ.నల్లప్ప శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆర్డీటీ సంస్థ 1969 నుంచి కరువుకు నిలయమైన అనంతపురం జిల్లాలో వందలాది గ్రామాల్లో విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక సదుపాయాలు, రైతు, వికలాంగులు, మహిళా సంక్షేమం, నీటి యాజమాన్యం, క్రీడలు, కార్పొరేట్ విద్యతోపాటు అనేక రూపాల్లో ప్రజలకు సేవలు చేస్తోందన్నారు. కరువొచ్చినా, కరోనా వచ్చినా తాము ఉన్నామని పేదలకు ఆర్డీటీ అండగా నిలుస్తోందన్నారు. అలాంటి సంస్థకు విదేశాల నుంచి విరాళాలు రాకుండా అడ్డుకోవడంపై రాష్ట్రంలోని పాలక పార్టీలు స్పందించాలన్నారు. ఆర్డీటీ సంస్థ నిర్వహిస్తున్న ఆసుపత్రులు, విద్యాలయాలు, స్టేడియం, కార్యాలయాలు, ఇతర అన్ని విభాగాలకు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్, పన్నుల రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అలాగే బడ్జెట్‌లో రూ.400 కోట్ల గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద నిధులు ఇవ్వాలన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాదాపు 6,000కుపైగా స్వచ్ఛంద సంస్థలకు విదేశాల దాతల నుంచి విరాళాలు రాకుండా నిలుపుదల చేయడం బాధాకరమన్నారు. ప్రభుత్వాలకు ధీటుగా సెమీ గవర్నమెంట్‌లాగా పని చేస్తున్న సంస్థకు విరాళాలు రాకపోవడం వల్ల నిధుల సమస్య ఏర్పడిందన్నారు. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, ఇతర పార్టీలో ఆర్డీటీ సంస్థకు అండగా నిలవాలన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అన్నదానం

అన్నదానం చేస్తున్న ఎన్ఎస్ఎస్ సభ్యులు

అనంతపురం కలెక్టరేట్ : ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో కురుగుంటలోని అంధుల మహిళా ఆశ్రమంలో శనివారం అన్నదానం చేశారు. శనివారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.విష్ణుప్రియ వారి బృందం హాజరై అంధ మహిళలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ సేవా సర్వీస్ కింద మేము ఎంచుకున్న ఈ కురుగుంట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ నిరంతరం శ్రమిస్తామన్నారు. ఈ గ్రామంలో ప్రజలకు అనేక విషయాలపై అవగాహన సదస్సులు గత స్పెషల్ క్యాంప్ వారం రోజులు నిర్వహించామని గుర్తు చేశారు. భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 విద్యార్థులు సంతోష్, సాయి భరత్, అమత, ఎర్రి స్వామి, భానుప్రియ తదితరులు పాల్గొన్నారు.

సిఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

వృద్ధురాలికి నమస్కరిస్తున్న మెట్టు విశ్వనాథరెడ్డి

డి.హీరేహాల్ : రాష్ట్రం మరింత అభివృద్ధి జరగాలంటే సిఎం జగన్‌తోనే సాధ్యమని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని లింగమనహళ్లి, మడేనహళ్లి, లక్ష్మీపురం, జాజరకల్లు గ్రామాల్లో 'గడప గడపకూ వైసిపి' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ సిఎంను చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వన్నూరుస్వామి, సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, బోయ మల్లికార్జున, జిల్లా కమిటీ సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ భోజరాజునాయక్, మండల వైసిపి నాయకులు పులకుర్తి చంద్ర, హనుమంతురెడ్డి, సింగాడి జగదీష్, రహంతుల్లా, తదితరులు పాల్గొన్నారు

In the Court of The Senior Civil Judge:Penukonda

I.A NO:288/2023 O.S.No:57/2017

poet:
Jagga Sreenivasulu ...**Petitioner/Plaintiff**

And

J.Narasimhulu and others
...**Respondants/Defendants**

పై నెంబరు దావాలోని I.A 288/2023లోని 25వ ప్రతివాదికి నోటీసు

To
R25: Desineni Rajendra Naidu S/o Venkataramudu, Door No: 12-4-25 Vidyuth Nagar, Anantapur

యిందుమూమంగా మీకు తెలియజేయడం ఏమనగా పై నెంబరు దావాలో నిన్ను 25వ ప్రతివాదిగా చేర్చుటకు గాను I.A.288/23 అర్జిని దాఖలు చేసినారు. సదరి విషయములై మీకు ఏమైన ఆక్షేపనలువున్న ఎడల మీరు 5-4-2024వ ఉదయం 10:30 ఖద్దున్న గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ వాదనను కోర్టు వారికి తెలుపుకొనవలెయును. లేని ఎడల మీ పరోక్షమందు పై అర్జీని తీర్మానించేయదురని యిందుమూముగా నీకు తెలియ చేయడమైనది.

(By order of the court)
శ్రీ.ఆర్.శ్రీకాంత్ రెడ్డి,
అర్జీదారు (వాది)పరం వకీలు, పెనుకొండ.

బార్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవం

గౌని వెంకటరెడ్డి

రాయదుర్గం : రాయదుర్గం బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా గౌని వెంకటరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం రాయదుర్గంలో బార్ అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల అధికారిగా ఎన్.సి.శ్రీనివాసన్ వ్యవహరించారు. అధ్యక్ష పదవికి గౌని వెంకటరెడ్డి మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా ఇసి.వన్నూరుస్వామి, వైస్ ప్రెసిడెంట్‌గా ఎస్.జాన్సన్, సంయుక్త కార్యదర్శిగా కె.పృథ్వీరాజ్, కోశాధికారిగా నియమితులయ్యారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా సి.రాజారావు, ఎం.హనుమంతురెడ్డి, జి.లోకానంద, జె.ఎ.వాహబ్ రెహమాన్, ఎంఎస్.హరికృష్ణారావు, సి.ఎస్.నరసింహారావు, సి.టి.శ్యామలమ్మ, డి.రవిచంద్ర, రేణుక, ఎక్స్ అఫీషియో సభ్యునిగా ఆర్.టి.జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికయ్యారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, ANANTAPURUMU.
(in tha matter of appointment of Guardian and for Permission to sell the property of deceased father of SRI YERRAGUNTA SAI MANOJ KUMAR who being Minor)
G.W.O.P. No: 22/2024

Between:
Smt.M.K.Mythrei, W/o Late Y.Shameer Kumar, Residing at D.No:6-2-297, Kovuru Nagar, Ananthapuramu. ...**Petitioner**

And

Nil ...**Respondent**

నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేడం ఏమనగా పై కేసులో మైనరు అయిన యర్రగుంట సాయి మనోజ్ కుమార్‌కు సంబంధించిన షెడ్యూలు ఆస్తిని అమ్మడానికి అనుమతి కోరుతూ అర్జీదారు పై కోర్టులో అర్జీ దాఖలు చేసి ఉన్నారు. సదరు కేసు 12/04/2024 వ తేదిన ఉ॥10:30 గం॥లకు పై కోర్టులో వాయిదా వేసినారు. ఎవరికైనా ఆక్షేపణలున్నచో స్వతహాగా గాని లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై తెలుపుకొనవలయును. లేని యెడల పై కేసు అర్జీదారు పరంగా తీర్మానింపబడునని తెల్పడమైనది.

SCHEDULE

1.Property situated in RD of Ananthapuramu & SRD of Ananthapuramu in Papampeta village fields limits, in Narayanapuram Major Panchayath area:

Ward	S.No	A-C	A-C	A-C	H-S	Plot No.
Old	19,	6-06 paiki,	2-50 paiki	0-03.41	0.014	9

Present-4

Door No	Asst.No	H.S.C.No
Old:Nil	Nil	7111201100657
Present:4-1785 4-1785A	4702	5083193

Boundaries: East: Plot No.10, South: Road, West: House in Plot No.8, North: Plot No.6, in between East-West: 27 ft or 8.23 mts. North-South: 55 ft or 16.77 mts open site with a ground floor house built therein with measurements East-West:24 ft or 7.31 mts, North-South:37.5 ft or 11.43mts with total area of 900 sq.ft. of 7 ears age of R.C.C roofing and a Mahadi house built on it with measurements East-West:25.5 feet or 7.77 mts. North-South:40 ft. or 12.19 mts. with a total area of 1020 sq.ft. with R.C.C roofing and of 7 years age, the house and the mahadi including all electrical fittings and tap.

2.Property situated in RD of Ananthapuramu & SRD of Ananthapuramu in Kurukunta village fields limits, in Kurukunta Panchayath area

S.No	A-C	H-S	Plot No.
106/2	0-02.75	0.011	121

Boundaries: East: Plot No.122, South: Plot No.133, West: Plot No.120, North: 40 feet road, with the measurements East-West:30 ft or 9.14 mts, North-South:40 ft or 12.19 nits, a plot of extent of 2.75 cents

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
ఎ.వెంకటనారాయణ గౌడ్,
అర్జీదారు తరుపు వకీలు, అనంతపురం.

విద్యార్థులు బంగారు జీవితాన్ని నిర్మించుకోవాలి

కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు

ప్రజాశక్తి-అనంతపురం

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని తెలుగు తులనాత్మక సాహిత్య శాఖ అధ్యక్షులు ఎన్ఆర్ సదాశివరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు సాహిత్య శాఖలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషికి విద్యార్థి జీవితం గొప్పదన్నారు. చదువుతోపాటు సంస్కారం అలవర్చుకోవాలన్నారు. ఉన్నత లక్ష్యాలతో తమ జీవితాలకు బంగారపు వేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విభాగాల పీఠాధిపతి జి.నరసింహన్ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్య విద్యార్థులకు అవసరమన్నారు. విద్యార్థుల మంచి సంస్కారాన్ని కూడా అలవర్చుకోవాలన్నారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. కాగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో వచ్చి ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో అకడమిక్ కన్సల్టెంట్లు డాక్టర్ నానీల నాగేంద్ర, డాక్టర్ తన్నీరు నాగేంద్ర, జూనియర్ అసిస్టెంట్ కరణం సుబ్బారావు, పరిశోధక విద్యార్థులు బి.వీరనారప్ప, వి.సంపత్‌కుమార్, కె.హరీష్‌కుమార్, పి.సురేష్‌కుమార్, జి.చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిబంధనలకు అనుగుణంగా పింఛన్లు పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-నార్పల

ఎన్నికల నియమావళికి అనుగుణంగా గ్రామ వాలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయాలని ఇఒఆర్‌డి శైలజారాణి, ఎఒ ఉమాదేవి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ రాముడు ఆదేశాల పంచాయతీల కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పింఛన్లు పంపిణీ చేసే వాలంటీర్లు లబ్ధిదారులతో ఎలాంటి రాజకీయ ప్రస్తావనా చేయకూడదన్నారు. వెల్ఫేర్లు ఎప్పటికప్పుడు పెన్షన్ పంపిణీని పర్యవేక్షించాలన్నారు. గ్రామాల్లో వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : : ఎన్నికల నియమావళికి అనుగుణంగా గ్రామ వాలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయాలని ఎంపిడిఒ దస్తగిరి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళికి అనుగుణంగా వాలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయాలన్నారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకోవడంతోపాటు కేసులు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఇఒఆర్‌డి ఆనందప్రసాద్, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ రామలింగారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు అధికారుల హెచ్చరికలు

నార్పలలో మాట్లాడుతున్న ఇఒఆర్‌డి శైలజారాణి

పయ్యావుల కేశవ్ విస్తృత ప్రచారం

మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-ఉరవకొండ

సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ ఉరవకొండలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణంలో 3 వరోజు శనివారం ఎస్ఎల్ఎన్ కాలనీ, డ్రైవర్స్ కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ముందుగా స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి, వైసిపి పాలన మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలన్నారు. టిడిపి పాలనలో రోజు మార్చి రోజు తాగునీరు సరఫరా చేసే.. వైసిపి అధికారంలోకి వచ్చాక కనీసం 15 రోజులకు ఒకసారి కూడా తాగునీరు ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. అధికార పార్టీ నాయకుల చేతకానితనంతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని హితవు పలికారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయా కాలనీల మహిళలు తన దృష్టికి తీసుకొస్తున్నారన్నారు. ప్రచారంలో భాగంగా చేనేతల సమస్యలు తెలుసుకోవడంతోపాటు పరిష్కార చర్యలు చేపడతానని చేనేతలకు భరోసా ఇచ్చారు. అనంతరం అనారోగ్య బాధితులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : త్వరలో జరిగే ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్‌ను గెలిపించాలని ఆయన తనయుడు విక్రమ్‌సింహా పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని ఆవులెన్న గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

బండారు శ్రావణిశ్రీని గెలిపించుకుందాం

ప్రచారంలో పాల్గొన్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-నార్పల

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని గంగనపల్లి, ముచ్చుకుంటపల్లి గ్రామాల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రావణిశ్రీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించడంతోపాటు టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. అభివృద్ధి తిరిగి గాడిన పడాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. కావున రానున్న ఎన్నికల్లో టిడిపి ఓటు వేసి చంద్రబాబును సిఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు, ఆకుల ఆంజనేయులు, ఆలం నాగార్జుననాయుడు, చంద్రబాబు, ప్రతాప్‌చౌదరి, రంగారెడ్డి, ఎర్రినాగప్ప, ఆకుల ప్రసాద్, ఎంపిటిసి బయపరెడ్డి, గంగనపల్లి రాము, వెంకటరమణ, భార్గవ్, ఎస్.రాము, లక్ష్మీనాయుడు, చంద్రబాబు, గోపాల్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, అశోక్‌రెడ్డి, జనసేన రామకృష్ణ, నాగేంద్ర, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

15 కుటుంబాలు టిడిపిలో చేరిక

పార్టీలోకి చేరిన వారితో బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-శింగనమల

మండల పరిధిలోని కొరివిపల్లి గ్రామ పంచాయతీలోని చీలేపల్లి గ్రామంలో వైసిపికి చెందిన 15 కుటుంబాలు శనివారం టిడిపిలో చేరాయి. గ్రామానికి చెందిన మల్లికార్జున, భీమన్న, జయశంకర్, లోకనాథ్, నాగార్జున, మోహన్, నరేంద్ర, చంద్రయ్యతోపాటు పలువురికి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. వైసిపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చక టిడిపిలో చేరినట్లు పార్టీలో చేరిన వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పిఎల్.ఈశ్వర్‌రెడ్డి, మండల కన్వీనర్ ఆదినారాయణ, మాజీ మండల కన్వీనర్ చితంబరిదొర, చిదానందనాయుడు, మారుతీనాయుడు, గుర్రం లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సిఎం జగన్ పర్యటనకు తరలిన నేతలు

నార్పల : సిఎం జగన్ జిల్లా పర్యటనకు మండలం నుంచి వైసిపి శ్రేణులు శనివారం భారీగా తరలివెళ్లాయి. ఇందులో భాగంగా ప్రభుత్వ సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి సారథ్యంలో భారీ వాహనశ్రేణితో వెళ్లారు. వెళ్లిన వారిలో నాయకులు నిట్టూరు రఘునాథరెడ్డి, మొరసు రమణారెడ్డి, మొరసు సంజీవరెడ్డి, భాస్కర్‌రెడ్డి, లోకనాథరెడ్డి, దిద్దికుంట కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పొలిటికల్ హీట్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

మార్చి ఆఖరు రావడంతో వాతావరణం బాగా వెడెక్కింది. 40 డిగ్రీలకుపైగా ఎండ వేడిమి చేరుకుంది. ఈ వేడిమికి సామాన్య జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఇదే సమయంలో ఎన్నికలు రావడంతో పొలిటికల్ హీట్ కూడా తోడైంది. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల ప్రచారాలు పెరుగుతున్నాయి. ఈ వారంలో రెండు ప్రధాన పార్టీల నాయకులు జిల్లాలో పర్యటించారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ప్రజాగళం పేరుతో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రాప్తాడు, శింగనమల, కదిరి నియోజకవర్గాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా శింగనమల నియోజకవర్గం పరిధిలో వైసిపి అభ్యర్థి వీరాంజినేయులు టిప్పర్ డ్రైవరంటూ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమవుతున్నాయి. దళితుడని చిన్నచూపు చూస్తున్నారంటూ వైసిపి నాయకులు మండిపడ్డారు. అది ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇదే సమయంలో సిఎం జగన్ మేమంతా సిద్ధం యాత్ర జిల్లాకు చేరుకుంది. ఈ యాత్ర గుత్తిలో ప్రారంభమై శింగనమల, రాప్తాడు నియోజకవర్గాల్లో కొనసాగింది. ఆదివారం కూడా యాత్ర కొనసాగనుంది. సుమారు ఆరు నియోజకవర్గాల్లో యాత్ర కొనసాగనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నారు. ఆయన ప్రతిపక్ష టిడిపిపై విమర్శలు ఎక్కుపెట్టారు. అంతేకాకుండా యాత్ర సమయంలో అక్కడక్కడ నేతలను పార్టీలో చేర్చుకునే కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగానే కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి మాదినేని ఉమామహేశ్వరనాయుడు సిఎం జగన్ సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ యాత్ర పూర్తయ్యేలోపు మరింత మంది చేరే సూచనలు కనిపిస్తున్నాయి. ఇలా జిల్లాలో అధికార, ప్రతిపక్ష పార్టీల ముఖ్యనేతల పర్యటనల సందర్భంగా చేసుకుంటున్న విమర్శలు, ప్రతి విమర్శలు రాజకీయ వాతావరణాన్ని వేడెక్కిస్తున్నాయి. ఈలోపు టిడిపి అభ్యర్థుల తుదిజాబితా విడుదల చేసింది. ఆ పార్టీలో నిరసన జ్వాలాలు ఎగిసిపడుతున్నాయి. అనంతపురం అర్బన్ స్థానాన్ని మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరిని కాదని దగ్గుపాటి వెంకట ప్రసాద్‌కు కేటాయించారు. దీనిపై ప్రభాకర్‌చౌదరి వర్గీయులు ఆందోళన బాటపట్టారు. టిడిపి కార్యాలయంపై దాడి చేసి ఫర్నీచర్ ధ్వంసం చేశారు. గుంతకల్లులోనూ జితేందర్‌గౌడ్ వర్గీయులు కార్యాలయంపై దాడి చేశారు. దీంతో టిడిపిలో గ్రూపు తగాదాలు తారాస్థాయికి చేరుకున్నట్లు అయింది. ఈ సమయంలో ప్రజా సమస్యలేవి చర్చకు రాకుండాపోతున్నాయి. ఇకపోతే కలెక్టరేట్ ఎదుట ఒక మహిళ ఆకలిచావుతో చనిపోందన్న వార్త పతాక స్థాయిలో వచ్చింది. అయితే అధికారులు ఇది ఆకలిచావు కాదు... భర్త కొట్టడంతో చనిపోయిందని కేసు నమోదు చేశారు. పిల్లలకు ఎలాంటి గుర్తింపు కార్డుల్లేక ప్రభుత్వ పథకాలేవీ అందుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. వీరికి ఆధార్ కార్డు అందజేసి ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తామని అధికారులు చెబుతున్నారు. వేసవిలో తాగునీటి సమస్య తీవ్రమవుతోంది. దీనికోసం అధికార యంత్రాంగం ప్రత్యేకమైన సెల్‌ను ఏర్పాటు చేసింది. కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఫిర్యాదులొచ్చిన వెంటనే తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేసే విధంగా ఏర్పాట్లు చేశారు. ఇలా ఈవారంలో రాజకీయ వాతావరణం మరింత వెడెక్కిందనే చెప్పాలి. రాబోయే రోజుల్లో ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న కొద్దీ వేడి మరింత పెరిగే సూచనలూ కనిపిస్తున్నాయి.

నేరాలు ఘోరాలు

రైలు పట్టాలపై మహిళ మృతదేహం

పట్టాలపై పడి ఉన్న మహిళ మృతదేహం

రాయదుర్గం : డి.హీరేహాల్ మండలం పాతహడగలి సమీపంలో బ్రిడ్జి నెంబర్ 48 వంతెన వద్ద రైలుపట్టాలపై గుర్తుతెలియని మహిళ మతదేహాన్ని స్థానికులు శనివారం గుర్తించారు. వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి శరీరం నుంచి తల వేరు పడి ఉన్న గుర్తుతెలియని మహిళ మృతదేహంగా గుర్తించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు మహిళ రైలు నుంచి ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందిందా.. లేక ఆత్మహత్య చేసుకుందా అనే విషయాన్ని విచారిస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

గుత్తి : మండలంలోని బసినేపల్లి గ్రామ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ధర్మాపురం గ్రామానికి చెందిన మక్కేల నాగరాజు సిఎం జగన్ రోడ్‌షో చూడడానికి ద్విచక్ర వాహనంలో బసినేపల్లికి వెళ్తుండగా కారు ఢీకొంది. ప్రమాదంలో తీవ్ర గాయాలైన నాగరాజును చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రి తరలించారు. ఘటనపై పోలీసు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఇద్దరిపై కేసు నమోదు

పుట్లూరు : మండల పరిధిలోని తక్కలపల్లి గ్రామంలో చాగం రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు, చాగం చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబ సభ్యుల మధ్య భూ వివాదంలో జరిగిన గొడవలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హేమాద్రి తెలిపారు.

నేడు టిడిపి అభ్యర్థి ప్రచారం

పుట్లూరు : మండలంలోని పలు గ్రామాల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ ప్రచారం చేయనున్నట్లు టిడిపి మండల నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు తిమ్మాపురం, గాండ్లపాడు, జి.వెంగన్నపల్లి, పోతిరెడ్డిపల్లి, కొండేపల్లి, మధ్యాహ్నం తక్కల్లపల్లి పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రచారంలో బండారు శ్రావణిశ్రీతోపాటు ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసానాయుడు హాజరుకానున్నట్లు తెలిపారు. కావున మండలంలోని టిడిపి, అనుబంధ విభాగాలు, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు.

6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

ఉరవకొండ : 2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిహెచ్‌డబ్ల్యు బాలికలు, 6వ తరగతికి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ఉరవకొండ కెజిబివి ప్రిన్సిపాల్ ఎం.ధనలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 11వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన అనాథలు, తల్లిదండ్రులు లేని పిల్లలు, నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అన్నారు. ఎంపిహెచ్‌డబ్ల్యు ఫిమేల్ కోర్సులో 40 సీట్లు, 6వ తరగతికి 40 సీట్లు మాత్రమే ఉంటాయన్నారు. మరిన్ని వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

బొమ్మనహాల్ : మండలంలోని కెజిబివి జూనియర్ కళాశాలలో పదవ తరగతి పాసైన విద్యార్థులు కెజిబివిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఒ కమలమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 11వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన అనాథలు, తల్లిదండ్రులు లేని పిల్లలు, నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అన్నారు.

గుత్తిలో రన్ ఫర్ జీసస్

గుత్తి : క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో గుత్తిలో శనివారం రన్ ఫర్ జీసస్ నిర్వహించారు. ఇందులో భాగంగా గుత్తి ఆర్ఎస్ లోని సీఎస్ఐ చర్చి నుంచి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా పట్టణంలోని సిఎస్ఐ చర్చి వరకూ రన్ నిర్వహించారు. విశ్వశాంతి స్థాపనకు ఏసుక్రీస్తు సిలువలో మరణించి తిరిగి లేచిన రోజు సందర్భంగా కార్యక్రమాన్ని చేపట్టినట్లు రన్ ఫర్ జీసస్ కోఆర్డినేటర్, వైసిపి క్రిస్టియన్ విభాగం జిల్లా అధ్యక్షుడు వైపి.బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రేవ. డేవిడ్ నాయక్, రేవ.సాల్మన్, పాస్టర్లు వాసు అనిల్ కాంత్, అబ్రహమయ్యా, జాకోబ్, సాల్మన్, సిఎస్ఐ చర్చి కమిటీ నాయకులు వై.విజయ శేఖర్, బి.ప్రతాప్,బిజి.సుందర్ రాజ్ పాల్, జేఎం.కెనడి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మక్కా మసీదులో ఇఫ్తార్‌విందు

రాయదుర్గం : రాయదుర్గంలోని మక్కా మసీదులో యువకులు, సుహేల్, సమీర్, ఆష్ఫాక్ స్నేహితుల ఆధ్వర్యంలో శనివారం ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మసీద్ ఇమామ్ ముఫ్తీనూర్ మొహమ్మద్ మాట్లాడుతూ ఇఫ్తార్ చేయించిన వారికి ఉపవాసానికి లభించనంత పుణ్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అనేక మంది ముస్లిములు పాల్గొన్నారు.

ప్రచారాల్లో పాల్గొనవద్దు

రాయదుర్గం : చౌక దుకాణ డీలర్లు, ఎండియు ఆపరేటర్లు రాజకీయ నాయకులకు మద్దతుగా ప్రచారాల్లో పాల్గొనరాదని తహశీల్దార్ చిట్టిబాబు సూచించారు. శనివారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉన్న రెవెన్యూ మీటింగ్ హాలులో డీలర్లు, ఎండియు ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ రఘు, రాయదుర్గం పట్టణం, మండలంలోని చౌక దుకాణపు డీలర్లు, ఎండియూ ఆపరేటర్లు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న యువకులు

పుట్లూరు : మండల కేంద్రంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ సమీపంలో పుట్లూరు యూత్ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ప్రజల సౌకర్యారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పుట్లూరు యూత్ రవి, రామాంజనేయులు, రాజు, యోగేంద్ర, రాజేష్, ఆంజనేయులు తెలిపారు.

ఇవిఎంల వినియోగంపై అవగాహన

ఉరవకొండ : త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో ఇవిఎంల వినియోగంపై రిసిప్షనిస్టులు, రూట్ ఆఫీసర్లకు మాస్టర్ ట్రైనర్లు శనివారం అవగాహన కల్పించారు. ఉరవకొండ మండల పరిషత్ కార్యాలయంలోని సభా భవనంలో నిర్వహించిన శిక్షణకు 120 మంది రిసెప్షనిస్టులు, రూట్ ఆఫీసర్లు హాజరైనట్లు ప్రోగ్రాం ఇన్‌ఛార్జి డిప్యూటీ తహశీల్దార్ పీరా తెలిపారు.

ఖాజీగా యూసఫ్‌వలి

బొమ్మనహాల్ : మండల ఖాజీగా యూసుఫ్‌వలి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ఖాజీగా తనను ఎంపిక చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం, మైనార్టీ సంక్షేమ ముస్లిం శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ముస్లిముల వివాహ ధ్రువీకరణ పత్రాలు, కుల ధ్రువీకరణ పత్రాలతోపాటు ముస్లిముల సంక్షేమానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా మైనార్టీ కో ఆపరేషన్ సభ్యులు మహబూబ్ బాషా, ముతువల్లి వలికి శుభాకాంక్షలు తెలిపారు.

ఎడిపై పాఠశాలకు ప్రభుత్వ గుర్తింపు లేదు : డిఇఒ

అనంతపురం : జిల్లాలోని బుక్కరాయసముద్రం మండలం వడియంపేట గ్రామంలో ఉన్న ఎడిపై ప్రయివేటు పాఠశాలకు ప్రభుత్వ అనుమతి లేదనిజిల్లా విద్యాశాఖ అధికారిణి బి.వరలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎడిపై యాజమాన్యం ప్రభుత్వ అనుమతి లేకుండా 1 నుంచి 10వ తరగతి వరకూ అడ్మిషన్లు చేపట్టిందన్నారు. ఏమైనా విద్యార్థులకు నష్టం జరిగితే విద్యాశాఖ బాధ్యత వహించదన్నారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు ఎడిపై పాఠశాలలో పిల్లలను చేర్పితే తమ బాధ్యత కాదన్నారు. ప్రభుత్వ గుర్తింపు ఉన్న పాఠశాలల్లో మాత్రమే పిల్లలను చేర్పించాలని సూచించారు.